# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 57 కృష్ణా, శుక్రవారం 21- 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-












## అంతరాష్ట్ర మోటర్ బైక్ ల దొంగలను పట్టుకున్న పామర్రు పోలీసులు

**పామర్రు,(క్రైమ్ కౌంటర్ )నవంబర్ 20**కృష్ణా జిల్లా పామర్రు

అంతర్రాష్ట్ర మోటర్ బైక్ ల దొంగను పట్టుకున్న పామర్రు పోలీసులు.

పామర్రు మండలం జుజ్జువరం గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసి.....

నిందితుడి వద్ద రూ. 22.50 లక్షల విలువ చేసే.. 45 ద్విచక్ర వాహనాలు రికవరీ చేసిన పోలీసులు.

పామర్రు పోలీసులను అభినందించిన కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.

రికవరీ చేసిన వాహనాలను పరిశీలించిన ఎస్పీ.

దొంగను పట్టుకోవడంలో చాకచక్కగా వ్యవహరించిన...

సీఐ సుభాకర్, ఎస్సైలు రాజేంద్రప్రసాద్, సత్య కళ ఇతర బృందానికి.... రివార్డులు అందించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.



ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కామెంట్స్

దొంగ భాస్కర్ రెడ్డి 26 కేసుల్లో... 45 మోటార్ బైక్ లు చోరీ చేశాడు.

హీరో బైక్ లే టార్గెట్ చేస్తూ... అత్యధికంగా గ్లామర్ వాహనాలను చోరీ చేశాడు. దొంగిలించిన బైక్ లను 2,3 వేల అప్పు కోసమే తాకట్టు పెట్టేవాడు.

కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో 8 పోలీస్ స్టేషన్ల పరిధిలో... చోరీలకు పాల్పడ్డాడు.

19 వాహనాలు ఏ స్టేషన్లో పరిధిలో చోరీ చేశాడో ధ్రువీకరణ కావలసి ఉంది.

## గ్రామాల్లోని త్రాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



### ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే
### గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్లతో... త్రాగు నీటి వ్యవస్థల అభివృద్ధి: ఎమ్మెల్యే రాము
### ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు...

**గుడివాడ,( క్రైమ్ కౌంటర్ )నవంబర్ 20** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి సురక్షిత త్రాగునీరు సరఫరా చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో గ్రామాల్లో త్రాగునీటి వ్యవస్థలను సర్వనాశనం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గంలో త్రాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై.... ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రాము గురువారం సమీక్షించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల జాబితా... త్వరలో మంజూరు కాలు ఉన్న ప్రతిపాదనలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అభివృద్ధి పనులపై అధికారులకు ఎమ్మెల్యేలను పలు సూచనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు... కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో త్రాగునీటి వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. త్రాగునీటి వ్యవస్థలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ క్రమంలో గుడ్లవల్లేరు మండలంలోనీ వడ్లమన్నాడు, గుడ్లవల్లేరు, పెంజేంద్ర, గాదెపూడి, కట్టవాని చెరువు, తాడిచర్ల, లంకా దొడ్డి, పెసరమిల్లి గ్రామాల్లో కోటి యాభై లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. నందివాడ మండలం ఓద్దుల మేరక గ్రామంలో 10 లక్షల విధులతో కల్వర్టు పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో నీటి వ్యవస్థల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపామని అవి త్వరలో ఆమోదం పొందుతాయని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ శ్రీనివాస్,ఏ.ఈ రూపేష్, గుడివాడ ఆర్డబ్ల్యూఎస్ ఇంచార్జ్ రాణి తదితరులు పాల్గొన్నారు.



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** ఆంధ్రప్రదేశ్ ని అన్నపూర్ణగాను, రైతుని, అన్నలాగా, రాజులాగా చూడాలన్న కామినేని గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ 2వ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖమాత్యులు నాదెండ్ల మనోహర్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రిసెల్వి , సివిల్ సప్లయ్స్ ఏం.డీ. ఢిల్లీ రావు తో కలిసి అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు రైతుల కళ్ళల్లో సంతోషాలు చూడటానికే మా ప్రభుత్వం ఉందని దానికి అనుగుణంగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యేనలేని కృషి చేస్తూ,పి.ఏం. మోడీ,సీ.ఏం చంద్రన్న,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజల సమస్యలు తెలుసుకొంటూ, జనరంజక పాలన అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా వరి పొలాల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వారికి అండగా నిలబడుతూ ధాన్యం పరిస్థితి ఎలా ఉన్న ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేసి రైతన్న కంట కన్నీరు తుడుస్తామని అన్నారు. మనం రైతును ఒక అన్న లాగా ఒక రాజు లాగా కొలుస్తున్నామని మన రైతుల వల్లే ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణ గా మన దేశం చూస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.డీ.ఏ. నాయకులు, ప్రజాప్రతినిధులు, అగ్రికల్చర్ మరియు వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్‌స్టీన్ సీక్రెట్ ఫైల్స్ విడుదలకు ట్రంప్ సైన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెక్స్ కుంభకోణంలో ఇరుక్కున్న ఆర్థికవేత్త జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను బహిరంగం చేసే బిల్లుపై సంతకం చేశారు. ఈ 'ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్పరెన్సీ యాక్ట్' ప్రకారం, న్యాయశాఖ 30 రోజుల్లోగా ఎప్‌స్టీన్‌కు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను, అతని అనుమానాస్పద మరణంపై దర్యాప్తు వివరాలను విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ట్రంప్, డెమోక్రాట్లకు ఎప్‌స్టీన్‌తో ఉన్న సంబంధాలపై నిజాలు త్వరలో బయటపడతాయని హెచ్చరించారు. ఈ బిల్లు ప్రతినిధుల సభలో 427-1 ఓట్లతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.



## విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి



క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు.కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్భా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు."పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్భా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన ని నారా భువనేశ్వరి తెలిపారు.

# పెడన నర్సాపురం నేషనల్ హైవే 216 రోడ్డుపై....ప్రతిరోజు యాక్సిడెంట్లు

## రక్తం వొడుస్తున్న నేషనల్ హైవే... ఎన్నో ప్రాణాలు బలి







**పెడన,( క్రైమ్ కౌంటర్ )నవంబర్ 20** కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం పెడన మండలం మడక వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తి తీవ్ర గాయాలయి మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సేకరించిన వివరాలు ప్రకారం మృతుడు పెడన మండలం లంకల కలవగుంట గ్రామానికి చెందిన మువ్వల చిన్న వెంకటేశ్వరరావు.( ఏసు) 64. సిరంగి నాగమల్లేశ్వరరావు 59. మీరు ఇద్దరు గురువారం ఉదయం మడక సమీపంలో ఉన్న ఎస్టేట్లోకి కూలి పనికి వెళుతున్నారు. మడక గ్రామానికి చేరుకోగా మచిలీపట్నం వైపు నుండి నరసాపురం వెళుతున్న కారు బైక్ పై వస్తున్న ఇద్దరిని ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న మువ్వల చిన్న వెంకటేశ్వరరావు. అక్కడికక్కడే మృతి చెందగా బైక్ వెనకాల కూర్చున్న... సిరంగి నాగమల్లేశ్వరరావు గాలిలోకి ఎగిరి కారు అద్దం పై రైట్ సైడ్ పడ్డాడు అని అక్కడ చూసిన కొంత మంది కూలీలు అంటున్నారు. నాగమల్లేశ్వరరావు కి తీవ్ర గాయాలు కాగా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న

# మచిలీపట్నం రెండో డివిజన్ మాచవరంలో పట్టపగలే రెండు ఇళ్లల్లో చోరీ..





**మచిలీపట్నం( క్రైమ్ కౌంటర్)నవంబర్ 20** మచిలీపట్నం మాచవరం పాత తౌడు ఫ్యాక్టరీ దగ్గర మెయిన్ రోడ్ లో రెండు ఇళ్లల్లో దొంగతనం జరిగింది. సుమారు 8నవసర బంగారం పదివేల క్యాష్, మరొక ఇంట్లో 10,000 నగదు, అపహరణ గురి అయినది అని బాధితులు మీడియా ముందు వాపోతున్నారు. ఇంటి యజమాని రాజులపాటు కుమారి, కొండాలమ్మ తల్లి గుడిలో, పక్కనే ఉన్న మరొక ఇంటి యాజమాని పరస సాంబశివరావు, పోలాటి తిప్ప ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నారు.

గురువారం ఉదయం ఇంటికి తాళాలు వేసుకుని ఉద్యోగానికి వెళ్ళగా మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపులు బద్దలు కొట్టి తెరిచి ఉండటంతో కంగారుపడి చోరీ జరిగిందని గ్రహించి, మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. క్లూస్ టీం తో చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి, బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మట్టా బాబూరావు సేవలు మరువలేనివి:కాగిత కృష్ణప్రసాద్





**పెడన,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 20** పెడన పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి మట్టా బాబూరావు రోడ్ ప్రమాదంలో మృతి చెందగా గురువారం శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బాబురావు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారుబాబురావు మా నాన్న వెంకట్రావు తో ఎంతో సాన్నిహిత్యం ఉందని,అలాగే నా విజయం కోసం బాబూరావు విశేషంగా కృషి చేశారని అన్నారు.కాగిత కృష్ణప్రసాద్ తో పాటు టీడీపీ నాయకులు యక్కల శ్యామలయ్య, హన్ను, పూలబాబు,చందన నారాయణరావు , కౌన్సిలర్ మట్టా శివ పావని,కమ్మగంటి వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్, గఫార్, పరసా జితేంద్ర, యర్రపోతు నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం మఠం వీధి కి చెందిన టీడీపీ నాయకులు వుమ్మిటి రామలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పరామర్శించారు.

# మంత్రి నాదెండ్ల చొరవతో- రైతు సమస్య పరిష్కారం

### ధాన్యం కొనుగోలు సమస్యతో రైతు ఇక్కట్లు
### - సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ....
### కదిలిన యంత్రాంగం...ఒక్క రోజులో సమస్య పరిష్కారం
### ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం



**మచిలీపట్నం,(క్రైమ్ కౌంటర్) నవంబర్ 20** కృష్ణాజిల్లా భట్లపెనుమర్రు గ్రామం/మొవ్వ రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రిగారు తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయసహకారాలు లభించక నిన్న తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. కోతకోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో అటూ, ఇటూ తిరుగారు.

ఈ క్రమంలో తన కష్టాన్ని ఒక వ్యక్తికి చెప్పుకున్నారు. సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం గురువారం ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. ఉదయం 10:15నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుండి ఫోన్...దెబ్బకు రైతు ఖంగుతిన్నాడు. నాకు మంత్రి ఫోన్ చేయడం ఏంటి? అని ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇంతకీ అసలు ఏం జరిగింది అంటే.....

జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మించిన గ్రామం భట్లపెనుమర్రు గ్రామం. ఈ గ్రామానికి చెందిన చలసాని చంటిబాబు అనే చిన్నరైతు 14ఎకరాల్లో వరి పండించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను మెషీన్లతో కోయించడం ప్రారంభించారు. నిన్న సుమారు 7 ఎకరాల పంట కోయించి, ధాన్యాన్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్నిరైతు సేవా కేంద్రానికి చేరవేస్తానని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా...గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని జవాబిచ్చారు. లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. రైతుకు ఏం చేయాలో దిక్కుతోచలేదు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో తన సమస్యను పంచుకుని బాధపడ్డారు. ఈ విషయం ఏదో ఒక విధంగా మంత్రి టీమ్ దృష్టికి చేరింది. మంత్రి కి ఈ రైతు సమస్య గురువారం ఉదయం వాట్సాప్ ద్వారా చేరింది. రైతు వివరాలన్నీ మంత్రి పరిశీలించి...సదరు రైతు చలసాని చంటిబాబుకి మంత్రిగారే స్వయంగా ఫోన్ చేశారు. మీ సమస్య ఏంటి అండి? అని అడిగారు. రైతు తన గోడు మొత్తం వెళ్లబుచ్చారు. మీరు అధైర్యపడొద్దు..మీకు నేను ఉన్నానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి మాట్లాడిన అరగంటలో జిల్లా యంత్రాంగం మొత్తం సదరు రైతు చలసాని చంటిబాబు కి వరుసగా ఫోన్లు చేసి సార్ మీ దగ్గరకు వస్తున్నాం...మీ ధాన్యం మొత్తం మేము కొంటాం అని చెప్పడం ప్రారంభించారు. మండల తహసీల్దార్ ఆగమేఘాల మీద గ్రామానికి చేరుకుని రైతు పంట, కావాల్సిన గోనె సంచుల వివరాలు మొత్తం తెలుసుకుని ఈరోజే ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టారు. మంత్రి కి తన కష్టాన్ని చెప్పుకున్నానని....అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని సాటి రైతులకు సదరు రైతు చంటిబాబు చెప్పడం....అధికారులు తన వద్దకు వచ్చి ఇస్తున్న మర్యాదను చూసి గ్రామంలోని రైతాంగం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలయ్యారు. ఇదంట్రా బాబు.....గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు ఇలా వణికిపోతున్నారంటూ ఒకరికొకరు చర్చించుకోవడం మొదలైంది. ఒక సామాన్య రైతు తన కష్టాన్ని మంత్రి కి చెబితే...సమస్య ఇలా గంటల వ్యవధిలో పరిష్కారం అయిపోతుందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంత్రి చొరవను అభినందిస్తున్నారు. తమకు ఏ కష్టం వచ్చినా మంత్రి ఉన్నారనే ధైర్యంతో పంటలను ధైర్యంగా కోపిస్తున్నారు. తన కష్టం ఇట్టే పరిష్కారం అవ్వడంతో రైతు చలసాని చంటిబాబు ఆశ్చర్యంలో, ఆనందంలో తలమునకలవుతున్నారు.

మంత్రి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను.... - చలసాని.చంటిబాబు, రైతు

మంత్రి నాదెండ్ల మనోహర్ నాకు ఫోన్ చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నేను మంత్రిని మాట్లాడుతున్నాను అనగానే నా ఆనందానికి అవధులు లేవు. నా కష్టం మొత్తం మంత్రికి చెప్పిన తర్వాత...మంత్రి ఇచ్చిన ధైర్యాన్ని మాటల్లో చెప్పలేను. ఏ కష్టం ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పండి...మీకు నేనున్నానంటూ ఒక మంత్రి నాలాంటి చిన్నరైతుకు భరోసా ఇవ్వడం గతంలో మా గ్రామంలో జరగలేదు. జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు మొత్తం నా దగ్గరకు వచ్చి నా ధాన్యం మొత్తం కొంటామని నాకు అండగా నిలిచారు. నిన్నటి వరకు నా ధాన్యం ఎలా అమ్ముకోవాలి అనే బాధతో, దిగులుతో ఉన్నాను. 24గంటలు తిరిగేలోపు నా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందంటే నమ్మలేకపోతున్నాను. నా సమస్యపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఏమిచ్చినా రుణం తీరదు. మా కుటుంబం తరపున, మా గ్రామం తరపున మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు. తెలిపారు.

# ఏలూరు జిల్లా ముదినేపల్లి::: విద్యుత్ అగ్ని ప్రమాధ భాదితులని పరామర్శించి సహాయం అందించిన ఏం.పీ.పీ.రామిశెట్టి



**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** ముదినేపల్లి గ్రామానికి చెందిన గంధపూడి చిన్ని గృహం కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తువులు అగ్నికి ఆహుతి అవ్వగా విషయం తెలుసుకున్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని..బాధితులకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో...రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి మొత్రు ఏసుబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, కలిదిండి మాజీ ఏ.ఏం.సీ. వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, ముదినేపల్లి-1ఎంపీటీసీ సభ్యులు జంపాన కోటయ్య, రాచురి కుమార్, ముదినేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రామణ నాగరాజు,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# జగన్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం అక్రమాస్తుల కేసులో నాంపల్లి కోర్టుకు జగన్ హాజరైన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లలో ఏ1గా ఉన్న జగన్, రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయని చెప్పారు. కోర్టుకు హాజరవుతూ భారీ ఊరేగింపులు, ర్యాలీలతో బలప్రదర్శన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. “తప్పు చేసిన వారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరు” అని ఆయన సూచించారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం మంత్రి కొల్లు రవీంద్ర తోనే సాధ్యం - పి.వి. ఫణి కుమార్





**మచిలీపట్నం,(క్రైమ్ కౌంటర్ ) నవంబర్ 20** బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం మంత్రి కొల్లు రవీంద్ర తోనే సాధ్యమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు..కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా మచిలీపట్నం పరాసుపేట నందు బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, ప్రముఖ దేవాలయమైన వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ గా, ధూళిపాళ్ల శ్రీరామ చంద్రమూర్తి, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర ఉపాధ్యక్షుడిగా నియమింపబడిన వేమూరి సాయి లను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి లు వారిని అభినందించి, ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర తోనే బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అనటానికి నిదర్శనం ప్రతి ఎండోమెంట్ దేవాలయంలోనూ అర్చకుడితోపాటు, ఒక బ్రాహ్మణుడిని కమిటీ లోనికి తీసుకోవడం నిదర్శనం అన్నారు. అలాగే ప్రముఖ దేవాలయమైన వేణుగోపాలస్వామి దేవస్థానానికి మచిలీపట్నంలో చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారని, మార్కెట్ యార్డులో ఒక డైరెక్టర్ పదవి ఇచ్చారని, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి తనకు ఇప్పించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. అన్నారు. అలాగే మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీలో ఒక బ్రాహ్మణుడికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చి కూడా గుర్తింపు ఇచ్చిన మహోన్నతమైన వ్యక్తి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.


మచిలీపట్నంలో కుల మతాలకు అతీతంగా ఉపయోగపడే స్వతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి అందరితో కలిపి ఉద్యమం చేస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని స్పందించకపోవడం బ్రాహ్మణుల పట్ల ద్వేషానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు ల సహకారంతో మచిలీపట్నంలో కులమతాలకు అతీతంగా అందరికీ ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి ఆ భవనం ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ రకాల శిక్షణలు ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి ఆ భవనం తోడ్పాటు అందించేలా కచ్చితంగా చేస్తాము అన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా రామాయణం, భారతం, భాగవతం వంటి గ్రంథాలు నేటి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం అందరిపై ఉందని, అందులో భాగంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ముందుకు వచ్చి మన గ్రంధాల విశిష్టతను భావితరాలకు తెలియజేసేలా కృషి చేయాలని, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. సమాజ సంక్షేమాన్ని కోరేటటువంటి బ్రాహ్మణ సమాజానికి అండగా ఉండే రాజకీయ నాయకులకు తమ పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, ఎం. సుబ్రహ్మణ్యం, కావూరి రాధాకృష్ణమూర్తి, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, జి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్, జే ఎస్ ఆర్ మూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసన్న, ప్రముఖ న్యాయవాది, సర్వా లలిత కుమారి లతోపాటుగా సన్మాన గ్రహీతలు, వేణుగోపాల స్వామి దేవాలయం ఆలయ చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, వేమూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు తో వీఆర్వో మృతి..


## ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ కార్యాలయానికి తీరని లోటు..



**ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, నవంబర్, 20(క్రైం కౌంటర్ డెస్క్):** ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తూ త్రిలోచనాపురం విలేజ్ విఆర్ఓగా ఎం, వెంకటేశ్వరరావు విధులు నిర్వహిస్తూ ఈరోజు తాడిగడపలో తన స్వగృహం నందు గుండె పోటుతో మరణించారు.సమాచారం ఉండగానే ఒకసారిగా తోటి రెవిన్యూ వీఆర్వోలు తోటి ఉద్యోగులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు ఎం వెంకటేశ్వరరావు చాలా మంచోడు తోటి ఉద్యోగులతో మాట మంతి కలుపుతూ నిజాయితీగా పని చేస్తూ ఎక్కడ కూడా అవినీతికి పాల్పడకుండా సహృదయంతో చక్కటి వివరణాత్మక తన రైటింగ్ తో అందరినీ ఆకట్టుకుంటూ అందరి హృదయాలను దోచుకుని ఇప్పుడు ఒక్కసారిగా ఆయన మా మధ్య నుంచి దూరం అవటం మాకు చాలా బాధాకరమని ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ కార్యాలయం తోటి ఉద్యోగులంతా కూడా కన్నీరు పర్యాంతమై అలాంటి మంచి వ్యక్తిని మేము ఎన్నటికీ మరువలేము అంటూ మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి ఆయన దూరమయ్యారు అంటూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవున్ని ప్రార్థిస్తూ వారి బాధను వ్యక్తం చేశారు.

# పదోన్నతి పొందిన డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావు..

## గుంటూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ గా పదోన్నతి..



**ఏపీ,క్రైం కౌంటర్ డెస్క్:** గుంటూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ గా పదోన్నతి పొందిన డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ఇబ్రహీంపట్నం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి.నరేంద్ర గురువారం నాడు గుంటూరులోని వారి కార్యాలయము లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తొ సత్కరించడమైనది ఈ సందర్భంగా మాట్లాడుతూ పని పట్ల అంకితభావంతో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి నేడు ఈ స్థాయికి రావటం ఎంతో సంతోషదాయకమని వీరు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి ఉన్నత స్థాయికి చేరాలని ఆశించటమైనది ఈ సందర్భంగా వారిని శాలువా మరియు పుష్పమాలతో అలంకరించి వారికి అభినందనలు తెలియజేయటం జరిగింది.

# జిల్లా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి ఆటలకు చెక్ పెట్టిన కృష్ణాజిల్లా పామర్రు పోలీసులు.

## నిందితుల వద్ద నుండి సుమారు 22 లక్షల 50వేల విలువైన 45 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

## విలేకరుల సమావేశంలో కేసు పూర్వపరాలను వివరించిన జిల్లా ఎస్పీ శ్రీ వి విద్యాసాగర్ నాయుడు ఐ.పీ.ఎస్





**పామర్రు,( క్రైమ్ కౌంటర్) నవంబర్ 20** సులభ సంపాదనకు అలవాటు పడి, విలాసాల మోజులో జిల్లాలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి ఆటలకు పామరు పోలీసులు చెప్పి పెట్టగా ఈ కేసు కు సంబంధించిన పూర్వపరాలు గురువారం జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., విలేకరుల సమావేశంలో వివరించారు.

కేసు పూర్వాపరాలు: వివరాల్లోనికి వెళితే అనగా 19-11-2025 వ తేదీన రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు కృష్ణ జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., ఆదేశాలపై, గుడివాడ డిఎస్పి ధీరజ్వీల్ ఆధ్వర్యంలో పామర్రు ఇన్స్పెక్టర్ శుభకర్ పరిరక్షణలో పామర్రు ఎస్సై పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి చల్లపల్లి రోడ్డు రాయల్ వైన్స్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో సుమారు 42 సంవత్సరాల ఒక వ్యక్తి పోలీస్ వారిని గమనించి పారిపోవుటకు ప్రయత్నించగా ఎస్ఐ వారి సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకోవడం జరిగినది. అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కొట్లో భాస్కర్ రెడ్డి అని అతను గడిచిన ఏడు నెలలకాలంగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు, ఇప్పటివరకు క్రిష్ణజిల్లాలోని పామర్రు, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు, కంకిపాడు, విజయవాడ మరియు ఇంకా కొన్నిచోట్ల మొత్తం 26 కేసులలో 45 ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్లుగా విచారణలో ఒప్పుకోవడం జరిగింది. అతని వద్ద నుండి సమాచారం సేకరించి చెప్పిన వివరాల ప్రకారం దొంగిలించబడిన 45 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాల విలువ సుమారు రూ.22,50,000/-.

నేరము చేసే విధానం (ఎం. ఓ) ఇతను 2000 సంవత్సరంలో ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడి జైలు శిక్ష కూడా అనుభవించాడు . జైలు శిక్ష నుండి విడుదలైన తర్వాత అప్పటినుండి అనేక పనులు చేసుకుంటూ జీవనోపాధిని సాగించాడు. వీరు గత ఏడు నెలల కాలం నుండి ఎవరికి దొరకకుండా ద్విచక్ర వాహనాలను దొంగిలించడం జరుగుతుంది. ఫంక్షన్ హాల్స్, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, హాస్పిటల్ ల వద్ద పార్క్ చేయబడిన ద్విచక్ర వాహనాలను మారు తాళలతో తో దొంగతనం చేస్తారు. ఎక్కువగా గ్లామర్ కంపెనీ వాహనాలను దొంగిలించాడు.

ముద్దాయిల వివరాలు:

కొట్లో.భాస్కర్ రెడ్డి. ఎస్/ఓ నాగిరెడ్డి ,42 సంవత్సరాలు తాడిపత్రి, అనంతపురం జిల్లా.ఈ కేసు లో ప్రతిభకనపరిచినవారు. పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభాకర్ పామర్రు పోలీస్ స్టేషన్ %ూ× ఎ%. రాజేంద్ర ప్రసాద్ డబ్ల్యూ ఎస్ ఐ ఎల్.సత్యకళ ఏఎస్ఐ అన్సార్, హెచ్ సి శివ కుమార్, హెచ్ సి శివయ్య, హెచ్ సి భోగేశ్వరరావు, పిసి ఎస్- ఏడుకొండలు, షరీఫ్, హనుమంతు, ప్రహ్లాద్, డి.శ్రీనివాస్, ఉమా శంకర్, -హెచ్ జి ఎస్ శ్రీనివాసరావు, రెహ్మాన్ ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేసి రివార్డులను అందజేశారు.





**ఏలూరు జిల్లా ముదినేపల్లి ::::క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన ముఖ్య అతిథి గా కోటప్రోలు కృష్ణ ఏలూరు జిల్లా బి.జే.పీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశనుండి మానవుని జీవన మనుగడకు పూర్వికులు, అవలంభించిన పద్ధతులు,జీవన సరళి,మనకు విద్యా, జీవన వికాసానికి, ఎన్నో రకాలుగానూ,జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి,ఉన్నతంగా జీవించటానికి,ఎంతో దోహదపడుతుందని,ప్రపంచ దేశాలలో అన్ని రకాల భాషలో గ్రంధాలయ సంస్థలుమేధావులు వారి ప్రయోగాలు అన్నీ కూడా విపులంగా వివరించి పుస్తకాల రూపేణా ప్రజలకు తెలియజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని,సామాన్య మానవుడు నుండి,నాయకులు,అత్యాత్మిక,ప్రయోగాత్మక విషయాలు, విపులముగా తెలుసుకోవటానికి గ్రంధాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తూన్నాయని కోటప్రొలు కృష్ణ అన్నారు. సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ ముదినేపల్లిలొ గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన లభించిందని సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముదినేపల్లి గ్రేడ్-3 శాఖ గ్రంథాలయంలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజులపాటు పాఠశాల విద్యార్థులు , మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా పోటీల్లో పాల్గొనడం , వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సందేశాలు ఉత్తేజానిచ్చాయన్నారు. క్రమం తప్పకుండా వారోత్సవాల్లో పాల్గొని పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు , బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం శ్రీదేవి , బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , గణిత ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య , ఉపసర్పంచ్ ఈడే సుధాకర్ , బిజెపి మండలపార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి , మీసాల సత్యనారాయణ , మొవ్వ ఫణి , జడ్పీ ఉన్నత పాఠశాల , గౌతమ్ , ఇండోసాక్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సినిమా



## ‘ది గర్ల్‌ఫ్రెండ్’ స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?

ఓవైపు స్టార్ హీరోలతో కలిసి పాన్ ఇండియాల్లో నటిస్తోన్న రష్మిక మందన్నా మరోవైపు లేడీ ఓరియంటెడ్ మూవీస్ తోనూ మెప్పిస్తోంది. తాజాగా ఆమె నటించిన సినిమా ది గర్ల్ ఫ్రెండ్. అందాల రాక్షసి సినిమాతో హీరోగా మెప్పించి చిలసౌ సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న రాహుల్ రవీంద్రన్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాను తెరకెక్కించడం విశేషం. దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి రష్మికకు జోడీగా నటించాడు. నవంబర్ 07న థియేటర్లలో విడుదలైన ఈ టాక్సిక్ లవ్ స్టోరీ సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించింది. టాక్సిక్ బాయ్ ఫ్రెండ్స్ ఉన్న అమ్మాయిలు పర్సనల్‌గా.. ప్రొఫెషనల్‌గా ఎలా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని ఈ సినిమాలో చక్కగా చూపించారు డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్. దీంతో చాలా మంది అమ్మాయిలు ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓన్ చేసుకున్నారు. అదే సమయంలో ఓ అమ్మాయి ఈ సినిమా చూసి చున్నీ తీసేసి ‘నేను కూడా ఇలాగే జీవిస్తాను’ అంటూ చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికీ ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో ఆడుతుండడం విశేషం.అమ్మాయిలకు తెగ నచ్చేసిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఓటీటీలో చూడాలని చాలా మంది ఉవ్విళ్లూరుతున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక సినిమా ఓటీటీ రిలీజ్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.ఇందుకోసం చిత్ర నిర్మాతలకు ఏకంగా రూ. 14 కోట్లు చెల్లించినట్లు సమాచారం. ఒప్పందం ప్రకారం డిసెంబర్ 11 నుంచి ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ప్రస్తుతానికి ఇది కేవలం రూమర్ మాత్రమే. త్వరలోనే దీనిపై ఓ అధికారిక ప్రకటన వెలువడనుంది.అల్లు అరవింద్, ధీరజ్ మొగిలినేని సంయుక్తంగా నిర్మించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో అను ఇమ్మాన్యుయేల్ మరో కీలక పాత్ర పోషించింది. రావు రమేశ్, రోహిణీ తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు.





## వెయిట్‌తో పాటు డయాబెటిస్ కంట్రోల్..!

శతాబ్దాలుగా భారతీయ వంటకాలు, ఆయుర్వేదం రెండింటిలోనూ ఉపయోగించబడుతున్న దాల్చిన చెక్క ఉపయోగాలు తప్పక తెలుసుకోవాలి. ముఖ్యంగా ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తీసుకోవడం వల్ల బోలెడన్నీ బెనిఫిట్స్ ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కేవలం 15 రోజులు దాల్చిన చెక్క నీటిని తాగితే చాలు%ఔ% మీ ఆరోగ్యాన్ని లోపలి నుండి మార్చే ఐదు అద్భుతాలను గమనిస్తారు. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం%ఔ%త్వరగా బరువు తగ్గుతారు:

దాల్చిన చెక్క నీరు సహజమైన కొవ్వును కరిగించేది. ఇది మీ శరీరంలో జీవక్రియను పెంచుతుంది. జీవక్రియ వేగవంతం అయినప్పుడు, నిల్వ ఉన్న కొవ్వు కరగడం ప్రారంభమవుతుంది. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది:

మీరు ప్రీ-డయాబెటిక్ లేదా చక్కెర సమస్యలు కలిగి ఉంటే ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. దాల్చిన చెక్క ఇన్సులిన్ లాగా పనిచేస్తుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:

దాల్చిన చెక్క శరీరంలో “చెడు” కొలెస్ట్రాల్ (%బణు%), ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది . కొలెస్ట్రాల్ మంచి స్థితిలో ఉన్నప్పుడు, గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని దూరం చేస్తుంది.

జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది:

మీరు తరచుగా గ్యాస్, మలబద్ధకం లేదా ఆమ్లత్వంతో బాధపడుతుంటే దాల్చిన చెక్క నీరు తాగడం మర్చిపోవద్దు. ఇది కడుపు ఆరోగ్యానికి అద్భుతమైనది. ఇది ప్రేగులను శుభ్రపరుస్తుంది. ఉదయం మీ కడుపు ఖాళీ చేయడాన్ని సులభతరం చేస్తుంది. కడుపు సంబంధిత ఇతర సమస్యలను తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తి, చర్మానికి ప్రయోజనం:

దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తాయి. వ్యాధితో పోరాడటానికి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మీ శరీరం లోపలి నుండి శుభ్రపరచబడినప్పుడు, దాని ప్రభావాలు మీ చర్మంపై కూడా కనిపిస్తాయి. ఇది సహజమైన మెరుపును ఇస్తుంది.

దాల్చిన చెక్క నీటిని ఎలా తయారు చేయాలి:

ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని, అందులో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి లేదా 1 అంగుళం దాల్చిన చెక్క వేసి, రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని కొద్దిగా వేడి చేసి, ఖాళీ కడుపుతో తాగేయాలి.



## చలికాలంలో అల్లం టీ మ్యాజిక్..

చలికాలం ప్రారంభమైంది.. రోజురోజుకీ చలి తీవ్రత పెరిగిపోతుంది. ఈ సీజన్?లో ఒంట్లో వేడిని పెంచే ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం. అందులోనే శరీరానికి మేలు చేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న రోజుల్లో ఉదయాన్నే అల్లం టీ తాగితే శరీరంలో వేడి స్థిరంగా ఉంటుంది. ఇది సాధారణ డ్రింక్ మాత్రమే కాదు, ఒక పవర్‌ఫుల్ నేచురల్ రెమెడీ.

అల్లంలో జింజరాల్స్, షోగాల్స్ అనే కాంపౌండ్లు యాంటీ-ఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ ఉంటాయి. %చీజదీ×% రిసెర్చ్ ప్రకారం, అల్లం యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-నాయూసియా ఎఫెక్ట్స్‌తో శరీరాన్ని రక్షిస్తుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సీజనల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. అల్లం టీ రోజూ తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. అల్లం శరీరంలో వేడిని పెంచడమే కాదు, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అల్లం టీ రోజూ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం%ఔ

ఇన్ఫెక్షన్లకు చెక్?

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు సాధారణం. అల్లం టీలోని జింజరాల్స్ గొంతు నొప్పి, దగ్గును తగ్గించి, శ్వాసకోశ సమస్యలను అరికడతాయి. అల్లం యాంటీ-మైక్రోబయల్ ప్రాపర్టీస్‌తో బాక్టీరియా, వైరస్‌లను చంపుతుంది. రోజూ ఒక కప్ అల్లం టీ తాగితే, ఫ్లూ, జలుబు రిస్క్ 30% తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అల్లంలోని విటమిన్ %జ%, మెగ్నీషియం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

చలికాలంలో మెటబాలిజం తగ్గుతుంది. గ్యాస్, జీర్ణక్రియ సమస్యలు పెరుగుతాయి. అల్లం జీర్ణరసాలను పెంచి, గ్యాస్‌ను తగ్గిస్తుంది. అల్లం గట్ హెల్త్‌ను మెరుగుపరచి ఉబ్బరం, వికారాన్ని తగ్గిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ ఎంప్టీయింగ్‌ను వేగవంతం చేస్తుంది. చలికాలంలో హెవీగా ఉండే ఆహారం జీర్ణం చేయడానికి సహాయపడుతుంది.

చలికాలంలో రక్తనాళాల్లో బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరచి, ఆక్సిజన్ సరఫరాని పెంచుతుంది. అల్లం %బణు% కొలెస్ట్రాల్‌ను తగ్గించి, క్లాట్ ఫార్మేషన్ సమస్యను తగ్గిస్తుంది. తరచుగా అల్లం తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది.

అల్లం శరీరాన్ని వేడిగా ఉంచి, లెథర్జీని అరికడుతుంది. గ్రీన్ టీతో కలిపి అల్లంని తీసుకుంటే చలికాలంలో ఎండ్యూరెన్స్ పెరుగుతుంది, ఇది థర్మల్ సెన్సేషన్‌ను మెరుగుపరుస్తుంది, శరీరంలో శక్తిస్థాయిల్ని పెంచుతుంది. అల్లం మెన్స్ట్రువల్ క్రాంప్స్, మసల్ సోర్‌నెస్, ఆస్టియోఆర్థ్రైటిస్ పెయిన్‌ను తగ్గిస్తుంది.

## పెత్తనం అంతా ధోనిదే..

చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో మహేంద్ర సింగ్ ధోనీకి ప్రత్యేకమైన అనుబంధం ఉంది. 2008లో చెన్నై ఫ్రాంచైజీలో చేరిన ధోని.. అప్పటి నుంచి ధోని అంటే సీఎస్కే.. సీఎస్కే అంటే ధోనిలా మారిపోయింది. ‘నాట్ ఎట్’ అంటూ ధోని కూడా తనకు బాడీ సహకరించినంత వరకు ఐపీఎల్ ఆడాలని భావిస్తున్నాడు. అందుకు తగ్గట్టుగా ఐపీఎల్ 2026లో మైదానంలోకి దిగుతాడు ధోని. ఇదిలా ఉంటే.. తాజాగా సంచలన ట్రేడ్‌తో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంది చెన్నై. అతడు జట్టులో చేరినా.. తమ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అని స్పష్టం చేసింది సీఎస్కే యాజమాన్యం. అయితే రుతురాజ్ గైక్వాడ్ పేపర్ కెప్టెన్ మాత్రమేనని.. జట్టు పెత్తనమంతా ధోనీదేనంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తాజాగా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కూడా స్పందించాడు.

ధోని జట్టులో ఉన్నంతకాలం రుతురాజ్ గైక్వాడ్ కేవలం ‘పేపర్ కెప్టెన్’ మాత్రమేనని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నాడు. జట్టు కెప్టెన్‌గా ధోని లేకపోయినా.. అతడి ఆధిపత్యం కొనసాగుతుందని.. జట్టును ‘షాడో కెప్టెన్’గా నడిపిస్తాదని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ నుంచి జట్టులో చేరిన సంజూ శాంసన్ కూడా వట్టి దద్దమ్మ అని.. భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా అతడ్ని తీసుకున్నారని ఫ్యాన్స్ అంటున్నారు. ధోని స్థానాన్ని సంజూ శాంసన్ భర్తీ చేస్తాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. అలాగే రాయల్స్ జట్టులో ఉన్నప్పుడు కూడా శాంసన్ తన అభిప్రాయాలను కెప్టెన్‌గా పరిగణనలోకి తీసుకోలేదని.. బయటకు వచ్చాడు.. ఇప్పుడు కూడా సైలెంట్‌గా ఉండాలని చెన్నైకి ధోనినే అంతా అని సీఎస్కే ఫ్యాన్స్ అంటున్నారు.



## గుడ్ న్యూస్.. రోహిత్, కోహ్లీ రీఎంట్రీ.

సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. నవంబర్ 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది.

రోహిత్, కోహ్లీ రీఎంట్రీ..ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు.

హార్దిక్ పాండ్యా దూరం..ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు.

కెప్టెన్సీపై సందిగ్ధత.. ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది అనుమానంగా ఉంది. ఒకవేళ గిల్ దూరమైతే, అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మ తిరిగి పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు.

రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు.

భారత జట్టు (అంచనా): పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా.. స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అంచనా జట్టు: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్/యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com